క్లుప్తంగా

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా మిట్టపల్లి వెంకటేష్



శివసేనారెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందుకుంటున్న వెంకటేష్

మిర్యాలగూడ: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన మిట్టపల్లి వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి వెంకటేష్ మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన ప్రతి పనిని సమర్థవంతంగా నిర్వహిస్తానని, యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలి

కొండమల్లేపల్లి : బీజేపీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ నక్క వెంకటేశ్‌యాదవ్ ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని పెండ్లిపాకల గ్రామంలో బీజేపీ నాయకులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలు, మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొడిగె సాంబశివగౌడ్, పాక నగేశ్ పాల్గొన్నారు.

రవీంద్రనగర్‌లో చోరీ



రవీంద్రనగర్‌లో బీరువాను తెరిచిన దుండగులు

మిర్యాలగూడ టౌన్ : గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్రనగర్‌కు చెందిన గుంట అంకయ్య తన భార్యతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న తన కుమార్తె వద్దకు ఉదయం వచ్చారు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపును తెరుచుకుని ఉండటంతో ఆందోళనకు గురైన బాధితులు ఇంట్లోకి వెళ్లి చూడగా బీరు తెరిచి ఉంది. ఈ విషయంపై బాధితులు 100 ఫోన్ చేయడంతో మిర్యాలగూడ రూరల్ ఏఎస్‌ఐ యాదగిరి సంఘటన స్థలంకు వెళ్లి వివరాలు సేకరించారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు బీరువాలోని వస్తువులను చిందరవందర చేసి అందులో ఉన్న 10 తులాల బంగారం, 20 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం

● బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి



దేవరకొండలో అభివాదం చేస్తున్న సైదిరెడ్డి



డిండి: మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి

దేవరకొండ: అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం రాత్రి దేవరకొండ పట్టణంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, లాలునాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ,గుండాల అంజయ్య,వస్కుల సుధాకర్,నక్క వెంకటేష్ యాదవ్, మల్లేష్ నాయక్,జల్దా భాస్కర్,మాధవి,శంకర్,పద్మ,తదితరులున్నారు.

బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు తెలపాలి

డిండి: పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు తెలపాలని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించి ఆ పార్టీ ఎన్నికల ప్రచార రోడ్ షో కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మోసపూరితమైన హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నిల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. దేశం నీతిమంగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్న బీజేపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి అవాస్తవ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, లాలూనాయక్,నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఏటి.రాధిక, నరసింహరావు, శివాజీ, రాఘవేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

చింతపల్లి : బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో సారి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. మోదీ ఆధ్వర్యంలో గ్రామగ్రామానా పలు అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించి ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మరో మారు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, లాలునాయక్, రమేశ్, నగేశ్, సురేష్ పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఆయన నివాసంలో నేరేడుగొమ్ము,చింతపల్లి మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్,ముక్కమళ్ల వెంకటయ్య, లోకసాని కృష్ణయ్య, నాగభూషణం, కొర్ర రాంసింగ్ తదితరులున్నారు.

బంకాపురంలో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చిట్టిమల్ల యాదగిరి

నిడమనూరు: మండలంలోని బంకాపురంలో శుక్రవారం చలివేంద్రాన్ని జిల్లా మిల్లర్స్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిమల్ల యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల, ఉపాధి హామీ కూలీల, బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, శ్రీనివాస రావు, గుండం రాజు, ఎంపీటీసీ ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు

● మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రాములునాయక్

దేవరకొండ: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 14సీట్లు కైవసం చేసుకుంటుందని,ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు.శుక్రవారం దేవరకొండలో ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ఆయన అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు.అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని ఆయన అన్నారు. సమావేశంలో సీపీఐ గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సీపీఎం రాష్ట్ర నాయకులు శ్రీరాములు నాయక్, ఎంపీటీసీ బిక్కునాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్‌నాయక్, లోచన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యతిరేకి బీజేపీని ఓడించాలి

హాలియా : దేశంలోని రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, మాజీ ఎమ్మెల్సీ సపావట్ రాములు నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అంజయ్య నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో బీజేపీకి 400 సీట్లు ప్రజలు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వర్తిస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని బాహటంగా ప్రధాని మోదీ చెప్పడం అంటే మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కొర్ర శంకర్ నాయక్, రమావత్ నాగేందర్ నాయక్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, రమావత్ నరేష్ నాయక్, సర్దార్ నాయక్ పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



అనుముల మండలంలోని రత్న తిరుపతిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి కోరారు. శుక్రవారం అనుముల మండలంలోని హజారిగూడెం, నాయుడుపాలెం, రత్న తిరుపతి, చల్మారెడ్డి గూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా మద్దతునివ్వాలని కోరారు. కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నాయకులు రావుల చిన బిక్షం యాదవ్, మాలే సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అభినందన

హాలియా : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో హాలియా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు పిట్టల రమ్యశ్రీ, రమావత్ తారక రూప 10/10 జీపీఏ మార్కులు సాధించారు. శుక్రవారం సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినులను, తల్లిదండ్రులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రఘువీర్‌రెడ్డి గెలుపునకు ప్రచారం

మిర్యాలగూడ: ఎన్నికల్లో కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ నాయకులు పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. శుక్రవారం పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ లావూరి రవినాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర నాగునాయక్‌లు ఇంటింటి ప్రచారం చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గడగోజు అశోక్, కెతావత్ జవహర్‌నాయక్, కృష్ణ, దేవులపల్లి వంశీచారి, లచ్చిరెడ్డి, భీమేష్, నరేందర్ పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి, యడవెల్లి నరేందర్‌రెడ్డి, గుర్రంపోడు జెడ్పీటీసీ గాలి రవికుమార్ ఉన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధి నా బాధ్యత

త్రిపురారం : గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఆర్థికంగా వెనకబడ్డామని, నియోజక వర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి నా బాధ్యత అని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సత్యనారాయణ పురం, ు గూడెం, అంజనపల్లి, రాగడప, పలుగుతండా, లచ్యతండా, కాపువారి గూడెం, కుంకుడుచెట్టు తండా, డొంక తండా, బడాయి గడ్డలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, అంబటి సోమయ్య, బిట్టు రవి కుమార్, ఆలంపల్లి జానయ్య, గోపగాని శ్రీనివాస్, అనుముల నర్సిరెడ్డి, బచ్చు సాంబయ్య, హుస్సేన్, బహునూతుల నరేందర్, బహునూతుల శ్రీనివాస్, అంబటి రాము, సరికంటి బాలకృష్ణ, నాయిని సంతోష్ కుమార్, సైదులు, శాగంటి సత్యం, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న బాబుసాయిపేట గ్రామానికి చెందిన నాతి సృజన్, మర్రిగూడెం గ్రామానికి చెందిన బిట్టు శరణ్య, వలిశెట్టి నిఖిత శ్రీలు మండలంలో 10 జీపీఏ సాధించడంతో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి విద్యార్థులకు శాలువాకప్పి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందిమళ్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మిర్యాలగూడ: పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు నమోదు చేసుకున్న ఓటర్లు పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గడువు లోపు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు సూచించారు. శుక్రవారం ఆయన కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు కేఎన్ఎం కళాశాలలో ఉదయం 9గంటల నుంచి 5గంటల లోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.


పోగొట్టుకొన్న సెల్ ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్‌ఐ

కొండమల్లేపల్లి : గత నెల ఏప్రిల్ 25న దుందిగళ్ల వెంకటేశ్వర్లు దేవరకొండకు వెళ్తూ మల్లేపల్లి ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న క్రమంలో తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ యాప్ ద్వారా దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్‌ఫోన్‌ను రికవరీ చేసిన సెల్‌ఫోన్‌ను శుక్రవారం వెంకటేశ్వర్లుకు ఎస్‌ఐ రామ్మూర్తి చేతుల మీదుగా అందజేశారు. అలాగే టీఎస్ ఆర్టీసీలో మహిళా ఉద్యోగిని అయిన ధీరావత్ భారతిబాయి విధుల్లో ఉండగా తన సెల్‌ఫోన్‌ను 2023 సంవత్సరం డిసెంబర్ 4న పోగొట్టుకుంది. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు రికవరీ చేసిన సెల్ ఫోన్‌ను శుక్రవారం భారతిబాయికి ఎస్‌ఐ అందజేశారు. కాగా ఇప్పటి వరకు కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో పోగొట్టుకున్న సుమారు 40 సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్‌ఐ రామ్మూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



గోవర్ధన్ మృతదేహం

మిర్యాలగూడ టౌన్ : రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందాడు. ఈ ఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామం శుక్రవారం వద్ద చోటు చేసుకుంది. ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... దామరచర్ల మండలం బాండావత్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని గేర్‌తండాకు చెందిన రమావత్ గోవర్ధన్(42) మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామ సమీపంలోని తన వ్యవసాయ పనులను ముగించుకొని స్వగ్రామం గేర్‌తండాకు ట్రాక్టర్‌ను తీసుకొని తిరుగు ప్రయాణం అయ్యాడు. మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామ సమీపంలో గల రాజ రాజేశ్వరీ ఫంక్షన్ హాల్ వద్దకు రాగానే అద్దంకి–నార్కట్‌పల్లి రోడ్డుపై ఒకేసారి గేదె అడ్డు వచ్చిన గేదెను ఢీకొట్టాడు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ సీట్లు నుంచి ఎగిరి కిందపడిపోవడంతో గోవర్ధన్‌కు బలమైన గాయాలయ్యాయి. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతుడి భార్య సాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఏసు క్రీస్తు పాటలతో చిన్నారుల ప్రదర్శన



మిర్యాలగూడ ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సుందర్ నగర్‌కు చెందిన సీఎస్‌ఐ చర్చీ సంఘం ఆధ్వర్యంలో ఏసు క్రీస్తు పాటలు, ఆధ్యాత్మిక కీర్తనలు, ప్రార్థనలు, సాంస్కృతి కార్యక్రమాలతో శుక్రవారం భారీగా చిన్నారుల ప్రదర్శనను నిర్వహించారు. వేసవి నుంచి ప్రజలు ఉపశమనం పొందాలను కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఫాస్టర్లు అనిల్, ధీరావత్ హన్యానాయక్, ఏసుదాసు, దేవదాసు, సుకుమార్, రమాబాయి, ఆగస్టే తదితరులున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి : పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డి.ఎం.కుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి యేకుల అంబేద్కర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఓటర్లు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎర్లీ బర్డ్ పథకం కింద రూ.2.51 కోట్లు వసూలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఎర్లీ బర్డ్ పథకం కింద రూ.2.51 లక్షలు ఆస్తి పన్నుల కింద వసూలు అయిందని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఛాంబర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏర్లీ బర్డ్ పథకం కింద ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లిస్తే వడ్డీ రాయితీ ఉందని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో ఆర్ఓ కల్యాణి, ఆర్ఐలు రాకేష్‌కుమార్ ఉన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

మర్రిగూడ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.చినముసయ్య మాట్లాడుతూ సమావేశానికి సరిపడా కోరం సభ్యులు హాజరుకాని కారణంగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం కూడా సమావేశం వాయిదా పడిన విషయం తెలిసిందే. సూపరింటెండెంట్ యాకుబ్, ఎంపీఓ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, బీట్ ఆఫీసర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు ఉచిత బహుమతులు



ఉచిత బహుమతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎం బొల్లెద్దు పాల్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో జీవి మహల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ, డీలక్స్‌లలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు ఉచిత బహుమతులు అందించడం జరుగుతుందని మిర్యాలగూడ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో జీవి మహల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ బస్సెక్కండి – బహుమతి పొందండి అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మిర్యాలగూడ డిపోలో సగం సర్వీసులు సూపర్ లగ్జరీలు, డిలక్స్‌లు ఉన్నందున రోజువారీగా కొంత ఓఆర్ తగ్గుతుందని, ఎక్కువ ఓఆర్‌ను సాధించేందుకు జీవీ మహల్ సౌజన్యంతో మహిళా ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఉచిత బహుమతి అవకాశాన్ని కల్పించిందన్నారు. అదే విధంగా మిర్యాలగూడ నుంచి విజయవాడ వైపు వెళ్లే మహిళా ప్రయాణీకులు వారికి ఇచ్చిన టికెట్ వెనుక పేరు. సెల్ నెంబరు, ఊరు అని రాసి అదే బస్సుల్లో ఏర్పాటు చేసిన గిఫ్ట్‌బాక్స్‌లో బస్సు దిగే సమయంలో వేయాలని కోరారు. వాటిని ప్రతి 15 రోజులకు ఒక్కసారి ఈ బహుమతులు ప్రకటించడం జరుగుతుందన్నారు. ప్రతి సారి డ్రా తీసిన ప్రతి మొదటి డ్రాలో ముగ్గరికి విలువైన చీరలు బహుమతులను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా ప్రయాణికులు సూపర్ లగ్జరీలు, డీలక్స్ బస్సులలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ భారతీబాయి, ఎంఎఫ్ పుప్పాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవస్థకు పశుపోషణ ముఖ్యం

త్రిపురారం : గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి వ్యవసాయంతో పాటు పశుపోషణ చాలా ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్(డీఎస్ఏ) డాక్టర్ సత్యనారాయణ, రాజేంద్ర నగర్ అసోసియేట్ డీన్ (ఏడీ) డాక్టర్ నరేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సత్యనారాయణ పురంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కంపాసాగర్ హెడ్ డాక్టర్ లింగయ్య, డాక్టర్ సుమాళిని, రంజిత, మీనా, మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికళ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఏఓ శ్రీనివాస్

నల్లగొండ అగ్రికల్చర్ : నల్లగొండలోని మిర్యాలగూడ రోడ్డులో గల ఎరువుల దుకాణాన్ని శుక్రవారం మండల వ్యవసాయాధికారి సుంకోజు శ్రీనివాస్ తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎరువులు అమ్మిన వెంటనే యాప్‌లో రైతుల పేరు, కొన్న సరుకు వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు.

మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలి

నల్లగొండ టూటౌన్: నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేసేందుకు నల్లగొండ ఎంపీగా శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని బీజేపీ నల్ల గొండ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ పిల్లి రామరాజుయాదవ్ కోరారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పెద్దబండ, అంబేద్కర్‌నగర్, ఎఫ్‌సీఐ కాలనీ, ఓంసాయికాలనీ, గొల్లగూడ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలనను అరికట్టేందుకు ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బత్తుల నరేష్, ఉప్పు రామకృష్ణ, అజయ్, అయ్యప్ప, సత్తయ్య, ఝాన్సీ, మల్లేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


జన హృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు
నిరాడంబరులు, స్నేహశీలి,
అనునిత్యం ప్రజలతో మమేకమయ్యే
నాయకులు, మిర్యాలగూడ ఎమ్మెల్యే
శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మీరు
మరెన్నో జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ..
శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు
ఎమ్మెల్యే, మిర్యాలగూడ.
మీ...
మిట్టపల్లి వెంకటేష్
రాష్ట్ర కార్యదర్శి
తెలంగాణ యూత్ కాంగ్రెస్ కమిటీ